# ఇండియా దటీజ్ భారత్

ఎస్.ఆర్. నంది

తెలుగు వాళ్ళు మాటాడుతున్నప్పుడు ఎప్పుడైనా జాగ్రత్తగా పరిశీలించి చూడండి. తెలుగు వాడికి కోపం వచ్చిందా వళ్లూపైనా తెలీకుండా ధడధడా వాగేస్తాడు. తిట్టేస్తాడు. మరీ ఎదుటి వాడి బలం హెచ్చాయి పోతున్నప్పుడు ధడామంటూ ఇంగ్లీషులో తగులుకుంటాడు.

వీడికి ఇంగ్లీషు రావాలని లేదు. "బొట్లేరు" ఇరగ్లీషు ముక్కల్నయినా సరే ఐ యామ్ సీయింగు యు వర్ దిస్. వ్వాట్ యు గ్రేట్ దాన్ మి? యూ ఐ కమ్ టు ది గ్రౌండ్. ఐ విల్ షో మై స్ట్రెంతు. ఐ విల్ టీచ్ యు యే గుడ్ లెసన్–" ధడధడా అనేస్తారు.

అంటే పై బొట్లేరు ఇంగ్లీషుకి తెలుగర్థం ఏవిటంటే–

నీ "యిది"ని ఇందాకట్నుంచి చూస్తున్నాను.

ఏంటి నీ బోడిగొప్ప? నువ్వు నాకంటే గొప్పవాడివా? అంత ధైర్యమున్నచో బయటకు రమ్ము. బలాబలాలు తేల్చేసుకుందాం. నా యొక్క గుడ్ లెసన్‌ని తెలుసుకుందువు." ఈ మహానుభావులైన తెలుగు వాడికి అటు తెలుగూ రాదు ఇటు ఇంగ్లీషూ రాదూ. అయినా తెలుగు తప్పులు మాటాడినా జంకనివాడు ఇంగ్లీషులో తప్పులు మాటడగానే, ఆ మాటాడిన వాడు అనాగరిక పశువన్నట్టూ, నాగరికత బొత్తిగా తెలీని. మూర్ఖాగ్రేసర చక్రవర్తి అయినట్టూ, అసలు చదువే రాని నిరక్షరకుడన్నట్టు ఓ బ్లాక్‌లిస్ట్‌లో చేర్చేస్తాడు.

తెలుగు ఎలా మాటడినా ఎవరూ పట్టించుకోరు. టి.వీ.లో, రేడియోల్లో మన మంత్రులు అధికారులూ చూడండి తెలుగుని ఎంత సుబ్బరంగా ఖూనీ చేసేస్తూ, ఖైమా చేసేస్తూ మాటాడేస్తుంటారు. అయినా తను మాటాడేది తెలుగే అనే ధీమాతో ఎంత ఘట్టిగా– తెలుగు రాష్ట్రం అటు శ్రీకాకుళం నుంచి ఇటు చిత్తూరు వరకూ, ఇటు అనంతపూర్ నుంచి అటు ఆదిలాబాద్ వరకూ ఝుడుసుకునే దరిద్రగొట్టు, చెత్త, తుక్కు తెలుగు భాషని మాటాడేస్తారు! ఈ మహాను భావులు మాటాడే తెలుగులాంటి తప్పుల్లాంటి తప్పుల్లో లక్షోవంతు తప్పు ఆంగ్ల ఉచ్చారణలో వొచ్చిందంటే ఎదుటివారు ఎన్ని ఛాటాకులు కట్లేస్తారో మరి

అయితే ఆ ఇంగ్లీషు మాటాడే వ్యక్తి ముఖ్యమంత్రో, పెద్దమంత్రో, పరాయి రాష్ట్రం పెద్ద మనిషో అనుకోండి ఇవతలి వారు కిక్కురుమనరు.

ఇంగ్లీషు తప్పు మాటాడితే ఏదో ఏటం బాంబులు ఎదుటివాడి నెత్తిన పడిపోతు

## ఆంగ్ల అథారిటీ

న్నట్టు బాధపడిపోయే మహానుభావులు– అటు హిందీలో, తమిళంలో, కన్నడంలో, బెంగాలీలో లేదా ఏ భారతీయ భాషల్లో మాటాడినపుడు లక్ష తప్పులు మాటాడినా ఫర్వా ఇల్లే" అన్నట్టు వుంటారు.

భారతీయ భాషలఓల తప్పులు దొర్లినా లక్ష్యపెట్టని భారతీయుడు ఇంగ్లీషు మాటాడినపుడు తప్పొకటి వొచ్చినా ఎందుకంత యిదై" పోతాడు? అంటే ఇంగ్లీషు భాష అమరుల భాషనిన్నీ, దాన్ని సంకరం చేస్తే మహాపచారమనిన్నీ రౌరవాది నరకాల్లో పడిపుటతారనిన్నీ మనవాళ్ల భావం.

ప్రాచీనకాలంలో భాష గురించి యిలానే అనుకునేవారు. సంస్కృతంలో చిన్న తప్పు వచ్చినా ఎదుటివాడు భడామని మూర్ఛపోయేవాడట. అందులో ఏ భాషలో లేని దిక్కుమాలిన మరో వచనం కూడా వుంది సంస్కృతంలో. భారతీయ భాషల్లో ఏకవచనం, బహువచనం రెండే వుంటే సంస్కృతంలో "ద్వివచన"మని మరో వచనం వుంది. హిందీలో స్త్రీ, పురుష లింగాలతో వచ్చిన చిక్కే, సంస్కృతం తోనూ ఈ వచనంలో వస్తుంది.

ఆ తర్వాత ఉర్దూ రాజభాష అయ్యాక, ఆ భాషని సరిగ్గా ఉచ్చారించకపోతే గేలీ చేసేవారు.

అంటే రాజభాషగా ఏ భాష వుంటే ఆ భాషకే గౌరవం అథార్టీ ఎక్కువన్న మాట. ఆ భాషనే పూజించేవారు. ఆ భాషకే అమరత్వం. ఆ భాషకే గౌరవం. ఆ భాషలోనే అందంగా మాటడ్డం.

ఇంగ్లీషు తెల్లవాడి భాష. బ్రిటిష్‌వాడి టంగ్" వాడి "మదర్ టంగ్" గాబట్టి వాడు టంగ్‌టింగ్‌మని మాటాడేస్తాడు. కాని మనం మాటాడలేంగా? తప్పు మాటాడితే గేలీలు, నవ్వులు. దాంతో ఆ ఇంగ్లీషు భాషంటేనే భయం మనకి.

అయితే దెబ్బలాటల్లో తెలుగువాడు– ఆ మాటకొస్తే భారతీయుడు– ఇంగ్లీషులోకి మారిపోతాడెందుకంటే ఆంగ్ల భాషకి పాలకుల అథార్టీ వుంది. తెలుగు పాలితుల బానిసల భాష. మంత్రిగారిని చూస్తే ఆఫీసర్లకు ఎంత వణుకో, ఆఫీసర్లని చూస్తే గుమస్తాలకెంత భయమో ఈ పాలితుల భాష ఇంగ్లీషన్నా మనకి అంతే భయం. ఆ భాష మనల్ని పాలిస్తున్నా అధికారుల భాషని మనకో సైకలాజికల్ ఫియర్. మానసిక పిరికితనం. అందుకూ తెలుగువాడు ఎదుటి వాణ్ణి తొక్కెయ్యడానికి, చంపెయ్యాడానికి" ఇంగ్లీషులో తగులుకుంటాడు.

అయితే ఇప్పుడా దొరలు లేరుకదా అయినా ఇంగ్లీషంటే ఎందుకంత భయం? పూజ్య భావం? ఇంగ్లీషువాడు ఇంగ్లీషునే కాదు వాడి వేషన్నీ కూడా మనకి ఎయిడ్స్" లాగా అంటించిపోయాడు. వాడు సూట్ వేసుకుంటాడు, బూట్ వేసుకుంటాడు. టై కట్టుకుంటాడు.– అందువల్ల ఆ "సూట్ వాలా"కి యమ గౌరవం యిచ్చేస్తారు. సూట్ వేసి, బూట్ వేసి, యమ షోగ్గా తయారైన వాడికి ఇంగ్లీషు రాదనుకోండి–తెలుగు తెలగని ఏడ్చేవాళ్లు కూడా– "ఓర్నీ డాబుగా సూటేశావ్– ఇంగ్లీషే రాదా?" అని ఈసడిస్తారు. ఇంగ్లీషు వస్తేనే "సూట్, బూట్"

తొడిగే హక్కు వుంది అన్నట్టు. అడుక్కున్నవాడు ఇంగ్లీషు మాటాడుతున్నాడను కోండి. మీరెలా అయిపోతారో వూహించుకోండి.

విమానం కూడా దొరలు కనిపెట్టిందే. మరి విమానంలో ఇంగ్లీషు మాటాడకుండా ఒకసారి తెలుగు మాటాడి చూడండి. మనల్ని గజ్జికుక్కల్ని చూసినట్టు చూస్తారు. మనకి చదువు లేదన్నట్టే చూస్తారు.

చదువుకి తెలివికి సంబంధం లేదంటారు. మరి సంస్కృతాంధ్ర భాషలు క్షుణ్ణంగా తెలిసిన మహా పిండితుడు,

పంచతో పిలకతో,

బూట్లుతో విమానమెక్కి చూడమనండి. అది భారతీయ సంస్కృతి అని వేదికలెక్కి వుపన్యాసాలిచ్చే మనవాళ్లే పుసుక్కున నవ్వుతారు.

మరి గాంధీగారు ఇంకా ఘోరంగా, ఆ పంచతో ఇంగ్లాండ్ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్‌కి వెళ్ళారు. అప్పుడు చర్చిల్ గాంధీగార్ని "నేకెడ్ ఫకీర్" అన్న మనం నొచ్చుకోరాదు. ఎందుకు? అప్పుడు జాతీయాభిమానం అలాంటిది? మొట్టమొదటి కామన్‌వెల్త్ కాన్ఫెరెన్స్‌కి మన ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూగారు వెళ్ళినపుడు గాంధీ టోపీనీ, షెర్వానీ, పైజమా వేసుకోలేదు. సూట్ వేసుకున్నారు. అదీ సూట్ ప్లస్ ఇంగ్లీషు అధికారం.

ఆ అధికారం తమకి పోతుందనే భయంతో ఈ వాళ హైద్రాబాద్‌లో చాలా మంది అల్ప సంఖ్యాక వర్గాలు హైద్రాబాద్‌లో ఉర్దూనే కావాలని మాటాడుతున్నారు. మరి తెలుగు వాడికేం దరిద్రమట హైద్రాబాద్‌లో తెలుగే మాటాడడు? అంటే తెలుగుని దరిద్రగొట్టు, బానిస భాషలోకి నెట్టేసిన మన తెలుగు నాయక మన్యుల్ని అనాలి.

మొన్న ఢిల్లీలో ప్రకాశం పంతులు గారి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించినపుడు ఆ సభకి అందరూ తెలుగు వాళ్లే విచ్చేశారట. కాని ప్రధాన మంత్రి గారితో బాటు ఒక్కళ్లైనా కూడా తెలుగు మాట్లాడలేదట.

ఎంత సిగ్గు చేటు? ఆహా తెలుగు తల్లీ ఇంకా నువ్వు ఆత్మహత్య చేసుకోకుండా ఎందుకమ్మ సెక్రటేరియట్ పక్కన శిలలా నిలబడి మూగ సాక్షిలా బతుకుతున్నావ్!

మినీకథ

# బాబోయ్... రచైత

నందిని తిమ్మిచేసైనా, తిమ్మిని నందిచేసైనా 'రచైత' కావాలన్న కోరిక మైండులో మెండైకూర్చుంది నాకు.

'మరి రచైత కావడమంటే అరటిపండు తిన్నంత సులభమా'

కాదుగా మరి. ఏదో ఒకటి రాయాలి. రాయాలంటే మూడ్ రావాలి. రావాలంటే ముందు మైండ్ ఫ్రెష్ కావాలి. ఆ... మరిచేపోయాను ఆ మధ్యవెడో రచైత సిగరెట్టు మీద సిగరెట్టు కాల్చేస్తూ గొప్ప రచైత(అ)యిపోయానన్నాడు.



వెంటనే దుఖాణం కేసి పరుగుతీసి మంచి సిగరెట్టు పొకదాన్ని అంటించాను. పొగను గుండెల్నిండా పీల్చి గాల్లోకి వదుల్తూ ఆలోచిస్తున్నాను. "ఊహూ... ఆలోచన లేదు పాల్లేదు. తల్లో వెంట్రుకల్ని ఒక్కొక్కటినే పీకి అవతల పారేస్తూ కూర్చున్నా... ఆ... వచ్చింది... బ్రహ్మాండమైన ఆలోచన... సింప్లీ సూపర్బ్ అయిడియా.

గంటన్నర సేపు పేపర్ తీసుకుని పెన్నులోని ఇంకంతా అయిపోగొట్టాను. అయినా కథ ఇంకా అయిపోలా. అయిపోతుందా మరి. అయిపోవాలంటే కథకు ముగింపుండాలిగా... నా కథకు ముగింపు అందరి రచైతల్లా ఉండకూడదంటే ఉండకూడదు. ఈ ఒక్క కథతోనే నేనో గొప్ప రచైతయిపోవాలి. నేనో గొప్ప రచైతనయి రాసీరాసీ చచ్చిపోయాక గొప్ప గొప్ప రచైతలందరూ వరుసలో నా పటానికి దండలేస్తున్నట్టుగా కల... బాబోయ్ నిజంగా అయిపోతానో ఏమో. ఎట్టకేలకు కథ ముగింపు కోసం దొరికిన పేపరువల్లా చించి, పెన్నులు మార్చీ మార్చీ కథను 'సమాప్తం' వరకూ లాగిపడేసాను. అంతటితోనే రచైతనయిపోతానా... భలేవారండీ మీరు కథను పత్రిక్కి పంపాలిగా... పంపితే అది పత్రికల్లో ప్రింటవ్వాలిగా.

ఓ మాంచి తిథి, నక్షత్రాలు గట్రా చూసి కథను పోస్ట్‌బాక్స్‌లో పడేసి పోస్ట్‌మాన్ వచ్చి వాటిని తీసేంతవరకూ నిబ్బరంగా నిక్కిపీక్కి కాళ్లీడ్చుకుంటూ ఇల్లుచేరాను. అప్పటి నుంచి ఒకటే బెంగ... చుట్టుపక్కల ఇళ్లలోని అమ్మలక్కలూ, అన్నతమ్ముళ్లకూ అందరికీ నా పని తనం తెలిసేలా దండోరాతో పాటుగా భాజా భజంత్రీ వాయించి వచ్చింది నా శ్రీమతి. ఈ విషయం అది కాస్తా నాకు చెప్పినప్పటి నుంచీ గుండె గుండెలో లేకుండా వుంది.

మూన్నెల్ల వనవాసం పూర్తయింది. ఒక రోజు గోదార్లో స్నానం చేసి సాయంత్రానికి ఇంటికి వెళ్తాంటే దారిలో పోస్టబ్బాయి కన్పించి రామశాస్త్రి నీకో ఉత్తరం వచ్చిందంటే జారిపోతున్న గుండెకాయని చేత్తోపట్టుకుని ఒకటే పరుగు... ఇంట్లోకి వెళ్ళి చూస్తే నేను కథను పంపిన పత్రిక ప్రతితో పాటుగా ఓ ఉత్తరం— గబగబా చదివాను.

'మీ కథ చదివింతర్వాత ప్రచురణకు ఎంపిక చేశాము. కాకపోతే మీ కథ పూర్వం నాటి ఒక రచైత కథకు అనుకరణగా భావించి మా పత్రికలో రచయిత పేరు లేకుండా వేసే 'అనగనగా ఒక ఫండాలం కథ' క్రింద మీ కథను వేస్తున్నాము. అన్న దాన్ని చూసి గొప్ప రచైతకు వ్యతిరేకంగా ఫండాలం రచైతగా పేరొచ్చిందని పొట్టచెక్కలయ్యేలా నవ్వుతూ నా శ్రీమతి ఎగిరి గంతేస్తూ చుట్టుప్రక్కలోళ్లకి భాజాభజంత్రీ నాయిస్తుంటే గోదార్లో మరోసారి దూకటానికి పరుగెత్తాను. మరింకేం చేయను.

నవ్వుకోవటానికి మాత్రమేనని
మనవి.

— సాహితీ చైతన్య